# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 65 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మే | మంగళవారం | 3-6 -2025 | వెల : .రూ. 5.00




## తెలంగాణ పునర్నిర్మాణం

# ప్రభుత్వ ఎజెండా

### తెలంగాణ అవతరణ దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి



- 2047 నాటికి 3 ట్రిలియన్ ఎకానమీ లక్ష్యం
- తెలంగాణ సర్వతో ముఖాభివృద్ధికి అడుగులు
- పదేళ్లలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం
- ఆర్థికంగా పూర్తిగా దెబ్బతిన్న వ్యవస్థలు
- రాష్ట్రాన్ని గాడిన పెట్టడం నల్లేరుపై నడక కాదని తెలుసు.
- దశాబ్దాల పోరాటంతో తెలంగాణ సాధించుకున్నాం
- కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యం
- హామీ ఇచ్చిన మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీల భర్తీ
- భూమాతతో ధరణి బాధలను దూరం చేశాం
- సంక్షేమ పథకాల్లో సన్నబియ్యం పంపిణీ
- వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ

**హైదరాబాద్, జూన్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి అడుగులు వేస్తున్నామని, ప్రపంచంలోనే తెలంగాణను అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నంలో ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలే మా ఆచరణగా ముందుకు వెళ్తున్నాం అన్నారు. గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నామని వెల్లడించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే తమ అజెండా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తాము బాధ్యతలు చేపట్టేనాటికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని చెప్పారు. పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

-మిగతా 2 లో



## నాలుగు కోట్ల మంది ఆకాంక్షను

# కేసీఆర్ నెరవేర్చారు

### ఎన్నో అవమానాలను అధిగమించి తెలంగాణను సాధించాం



- దశాబ్దాలుగా కొట్లాడితే తెలంగాణ వచ్చింది
- మూడేండ్లలో కేసీఆర్ మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి అవుతారు
- తెలంగాణను ప్రేమించడంలో ఎప్పుడూ ముందున్నాం:
- అమెరికాలోని డల్లాస్ నగరంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**డాలస్ -జూన్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

నాలుగు కోట్ల మంది కోసం మహాత్ముని స్ఫూర్తిగా తెలంగాణ కలగన్న కేసీఆర్.. ఒకే ఒక్కడిగా బయల్దేరారని, ఎన్నో అవమానాలను అధిగమించి తెలంగాణను సాధించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎంతో మంది ప్రాణత్యాగాలు చేస్తే.. దశాబ్దాలుగా కొట్లాడితే తెలంగాణ వచ్చిందని చెప్పారు. పోరాడి సాధించిన యోధుడు ముఖ్యమంత్రిగా ఉండటంతో అదే కసి.. స్ఫూర్తితో పనిచేశామన్నారు. 2023లో ఓడిపోయినా తెలంగాణను

-మిగతా 2 లో



## 5న కాళేశ్వరం విచారణకు

# హాజరు కాలేను

- 11న వస్తానని సమాచారమిచ్చిన కేసీఆర్

**హైదరాబాద్**

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కీలక నిర్ణయం తీసుకున్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదురుగా విచారణకు ఈ నెల 5వ తేదీన హాజరు కావడం లేదని స్పష్టం చేశారు. ఈ నెల 11వ తేదీన హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. అయితే, విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ను ఆయన కోరినట్లు తెలుస్తుంది. ఇప్పటికే, ఈ విషయాన్ని కాళేశ్వరం

-మిగతా 2 లో

## నీట్ పీజీ 2025

# పరీక్ష వాయిదా

- త్వరలోనే కొత్త తేదీని ప్రకటిస్తామని వెల్లడి




**న్యూఢిల్లీ, జూన్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ నీట్ పీజీ 2025 పరీక్షను వాయిదా వేసినట్లు ప్రకటించింది. ఈ పరీక్ష జూన్ 15న జరగాల్సి ఉండగా, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించాలన్న నిర్ణయం కారణంగా ఈ వాయిదా జరిగింది. కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని తెలిపింది. మే 30న సుప్రీం కోర్టు, నీట్ పీజీ 2025 పరీక్షను రెండు షిఫ్ట్‌లలో నిర్వహించడం వల్ల అసమానతలు ఏర్పడతాయని,

-మిగతా 2 లో



# రూ.10 లక్షల కోట్ల అప్పు చేసి సాధించిందేమిటి?

- 6 గ్యారంటీలను కూడా అమలు చేయకుండా కాంగ్రెస్ మోసం చేసింది
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ కుక్కలు చింపిన విస్తరిలా మారింది
- అప్పులు కూడా పుట్టని దుస్థితి తీసుకొచ్చారు
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి
- తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపిన బండి సంజయ్

**కరీంనగర్, జూన్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్, ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో దాదాపు రూ.10 లక్షల కోట్లు అప్పు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా దివాళా తీయించారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. లక్షల కోట్ల అప్పు చేసినా రాష్ట్ర ప్రజల బతుకులు మారలేదని, 6 గ్యారంటీలుసహా ఇచ్చిన హామీలను కూడా అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందన్నారు. ఈ రెండు పార్టీల పాలన, అవినీతివల్ల అప్పు కూడా పుట్టని

-మిగతా 2 లో




# పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై చర్చిద్దామా

### హరీష్ రావుకు పీసీసీ చీఫ్ సవాల్

**హైదరాబాద్, జూన్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

బీఆర్ఎస్ పదేళ్ల పాలనపై చర్చకు రావాలని మాజీ మంత్రి హరీష్ రావును టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై ఎక్కడైనా చర్చకు సిద్ధమని హరీష్ రావును ఉద్దేశించి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో

-మిగతా 2 లో

# మూడు దశల్లో బీహార్ ఎన్నికలు..?

- బీహార్ అసెంబ్లీ పదవికాలం నవంబర్ 22తో ముగింపు
- త్వరలోనే ఎన్నికల తేదీలను ప్రకటించే అవకాశం




**న్యూఢిల్లీ జూన్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఈ ఏడాది(2025) బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఇందుకోసం ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తోంది. రెండు లేదా మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల సంఘం భావిస్తున్నట్లు తెలిసింది. దీపావళి (అక్టోబర్ 20), ఛత్ పూజ (అక్టోబర్ 28)

-మిగతా 3 లో

# వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర

- వేగంగా అభివృద్ధి చెందుతున్నవిమానయాన రంగం
- గ్లోబల్ కంపెనీల పెట్టుబడులకు అద్భుతమైన అవకాశాలు
- అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం సమావేశంలో మోడీ



**న్యూఢిల్లీ**

అంతర్జాతీయ వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న అంతర్జాతీయ వైమానిక రవాణా సంఘం 81వ వార్షిక సాధారణ సమావేశంలో ప్రధానమంత్రి సోమవారంనాడు పాల్గొన్నారు. విమానయాన రంగం, టాలెంట్ ఫర్ టెక్నాలజీ అండ్ ఇన్నొవేటర్స్, ఓపెన్ అండ్ సపోర్టివ్ పాలసీకి ఇండియా మార్కెట్‌లో అవకాశాలు ఉన్నాయని చెప్పారు. విమానయాన రంగంతో పాటు-అంతర్జాతీయ సహకారం, వాతావరణ కట్టుబాట్లు-, సమానమైన వృద్ధి ఎజెండాను ముందుకు తీసుకువెళ్లే వేదికగా ఈ సదస్సు మందుకు సాగాలని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత విమానయాన రంగంలో ప్రముఖ గ్లోబల్ కంపెనీలు పెట్టు-బడులు పెట్టేందుకు

-మిగతా 4 లో

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దిన పత్రిక
మంగళవారం జూన్ 3 మే 2025

## 5న కాళేశ్వరం విచారణకు హాజరు కాలేను

(మొదటి పేజి తరువాయి)

కమిషన్ కు సమాచారం అందజేశారు. గులాబీ బాస్ కోరిక ప్రకారం ఈ నెల 11వ తేదీన విచారణకు వచ్చేందుకు కాళేశ్వరం కమిషన్ అంగీకరించింది. అయితే, మరోవైపు, ఇవాళ తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి హరీష్ రావు కాళేశ్వరం ప్రాజెక్టు మీద చేపట్టిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కూడా వాయిదా వేశారు. ఈ నెల 9వ తేదీన కమీషన్ ముందు హాజరు కానున్నారు.. అలాగే, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ కూడా కాళేశ్వరం కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్ ముందు విచారణకు వెళ్లనున్నారు. ఇక, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుపై విచారణ కమిషన్ వేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటైన కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపుగా తుది దశకు చేరుకుంది. కాగా, ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు సీఎంగా ఉన్న కేసీఆర్, ఇరిగేషన్ శాఖ మంత్రిగా పని చేసిన హరీష్ రావు, ఆర్థిక శాఖ మంత్రిగా పని చేసిన ఈటెల రాజేందర్ కమిషన్ ముందు హాజరు కావాలని నోటీసులను ఇప్పటికే అందజేసింది.ఈనెల 5వ తేదీన విచారణకు రావాలని కాళేశ్వరం కమిషన్ ఆయనకు నోటీసులు ఇచ్చింది. ఈ విచారణకు మరింత సమయం కావాలని కమిషన్ ఛైర్మన్‌ను కేసీఆర్ కోరినట్లు- సమాచారం. కాళేశ్వరం కమిషన్ ముందు హాజరుకావడంపై ఆయన సుదీర్ఘ ఆలోచనలు చేస్తున్నట్లు- తెలుస్తోంది.హరీష్‌రావు హాజరు తర్వాత పరిణామాలను బేరీజు వేసుకుని ఈనెల 11న విచారణకు వెళ్లాలా, వద్దా? అనే విషయంపై కేసీఆర్ నిర్ణయం తీసుకోనున్నారు.

## నీట్ పీజీ 2025 పరీక్ష వాయిదా

(మొదటి పేజి తరువాయి)

అందుకే ఒకే షిఫ్ట్‌లో నిర్వహించాలని ఆదేశించింది. ఈ నిర్ణయం పరీక్షలో పారదర్శకత, సమానత్వాన్ని నిర్ధారించడానికి తీసుకోబడింది. అయితే, ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహణకు అవసరమైన అదనపు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు- చేయడానికి కఇఉః÷ూకు సమయం కావాలని, అందుకే పరీక్ష వాయిదా వేస్తున్నట్లు- తెలిపింది. ఒకే షిఫ్ట్‌లో పరీక్ష నిర్వహించడానికి దాదాపు 900 అదనపు పరీక్ష కేంద్రాలు అవసరం. ఈ కేంద్రాలను పారదర్శకంగా ఏర్పాటు- చేయడానికి సమయం కావాలని సుప్రీంకోర్టుకు తెలిపింది. ఈ కారణంగా, జూన్ 15న జరగాల్సిన పరీక్షను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకున్నారు. నీట్ పీజీ 2025 సిటీ- ఇంటిమేషన్ స్లిప్ జూన్ 2న విడుదల కావాల్సి ఉండగా, పరీక్ష వాయిదా కారణంగా దీని విడుదల తేదీ కూడా మారుతుంది. అడ్మిట్ కార్డ్ విడుదల తేదీని కూడా త్వరలో ప్రకటిస్తారు. అధికారిక వెబ్‌సైట్ ద్వారా కొత్త పరీక్ష తేదీలు, సిటీ- ఇంటిమేషన్ స్లిప్, అడ్మిట్ కార్డ్ విడుదల తేదీలను తెలియజేస్తామని పేర్కొంది. విద్యార్థులు సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లను నమ్మవద్దని, అధికారిక ప్రకటనల కోసం కఇఉః÷ూ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. పరీక్ష తేదీ వాయిదా అయినప్పటికీ, విద్యార్థులు తమ ప్రిపరేషన్‌ను కొనసాగించాలని సూచించారు. నీట్ పీజీ 2025 పరీక్ష భారతదేశంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులలో ప్రవేశానికి నిర్వహించే ఎగ్జామ్. ఈ పరీక్షను 2.5 లక్షల మందికి పైగా విద్యార్థులు రాయనున్నారు.

## నాలుగు కోట్ల మంది ఆకాంక్షను కేసీఆర్ నెరవేర్చారు

(మొదటి పేజి తరువాయి)

ప్రేమించడంలో ఎప్పుడూ ముందున్నామని చెప్పారు. మూడేండ్లలో కేసీఆర్ మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి అవుతారని వెల్లడించారు. అమెరికాలోని డాలస్ నగరంలోని డాక్టర్ పెప్పర్ ఎరీనాలో రాష్ట్ర ఆవిర్భావ సంబురాలు, బీఆర్ఎస్ రజతోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఎన్నారైలు పెద్దసంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమానికి కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సంర్భంగా మాట్లాడుతూ.. ‘ మిమ్మల్ని చూసి తెలంగాణ గడ్డ గర్విస్తున్నది. ఖండాలను దాటి తెలంగాణ నైపుణ్యాన్ని చాటిన మీ అందరికీ వందనం. తెలంగాణకు ప్రతీకగా నిలిచిన మీ అందరికీ అభివందనం. అమెరికాలోని తెలంగాణవాసులను చూసి తెలంగాణ తల్లి గర్విస్తున్నది. పుట్టిన గడ్డకు వేలాది మైళ్ల దూరంలో ఉన్నా బతుకమ్మను మరచిపోలేదు. బతుకును ఇచ్చిన తెలంగాణను మీరు మరచిపోలేదు. దశాబ్ద కాలంగా ఎలాంటి ఉత్సాహం కనిపించిందో ఇప్పుడూ అలాగే కనబడుతున్నది. నిన్నటి వరకు తెలుగు వారికి రెండు రాష్ట్రాలే ఉన్నాయి అనుకున్నా.. కానీ నాకు నిన్ననే అర్థం అయింది మనకి రెండు కాదు మూడు రాష్ట్రాలు ఉన్నాయని.. అది టెక్సాస్‌లో ఉందని.అమెరికాలో ఉన్నట్లు ఎంతమాత్రం అనిపించడం లేదు. 2015లో పెట్టుబడుల కోసం అమెరికాలో తిరుగుతూ డాలస్‌కు వచ్చాం. పదేండ్ల తర్వాత ఇక్కడకు వచ్చి చూస్తే కేసీఆర్ దూతలుగా ఎన్నో చేసి చూపించారు. జీవితంలో ఎన్నో కలలు కంటారు. కొందరు వాటిని సాకారం చేసుకుంటారు. 2001లో నాలుగు కోట్ల మంది కోసం మహాత్ముని స్ఫూర్తిగా కేసీఆర్ తెలంగాణ కలగన్నారు. ఒకే ఒక్కడిగా బయల్దేరారు. ఉద్యమం నుంచి తప్పుకుంటే రాళ్లతో కొట్టండన్నారు. శూన్యం నుంచి బయల్దేరి అందరినీ ఏకం చేసి తెలంగాణను సాధించారు. విదేశీ గడ్డపైనా జై తెలంగాణ అని నినదించారు. ఎన్నో అవమానాలను అధిగమించి తెంగాణను సాధించారు. మేం బాధ్యతగా భావించడంతోనే అనితర సాధ్యమైన విజయాలు చేకూరాయి. స్వరాష్ట్రాన్ని నంబర్‌వన్‌గా నిలుపుకోవడంలో ఏ అవకాశాన్ని వదులుకోలేదు. 2023లో ఓడిపోయినా తెలంగాణను ప్రేమించడంలో ఎప్పుడూ ముందున్నాం. మళ్లీ మూడేండ్లలో తిరిగి బిడ్డ తెలంగాణ తల్లి వద్దకు చేరుతుంది. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు. ఎంతో మంది ప్రాణత్యాగాలు చేస్తే.. దశాబ్దాలుగా కొట్లాడితే తెలంగాణ వచ్చింది. పోరాడి సాధించిన యోధుడు ముఖ్యమంత్రిగా ఉండటంతో అదే కసి.. స్ఫూర్తితో పనిచేశాం.

## పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై చర్చిద్దామా

(మొదటి పేజి తరువాయి)

ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించలేదు అనే మాట నిజమా అని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులు విలువ తగ్గించిన విధానాన్ని కంచె చేను మేసినట్లుగా ఉందని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. అలాగే, హరీష్ రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ భేటీ- అయ్యారని సంచలన వ్యాఖ్యలు చేస్తూ, ఈ సమావేశంపై మా వద్ద స్పష్టమైన సమాచారం ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు ఉందన్న అభియోగాలపై స్పష్టత కోరుతూ, ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలకు ముందు హరీష్ రావు సమాధానం చెప్పాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గౌడ్ ఘాటు విమర్శలు చేశారు. రూ. 1.20 లక్షల కోట్లను ఖర్చు పెట్టిన కాళేశ్వరం వల్ల ఒక్క ఎకరానికి అయినా నీరు వచ్చిందా? అని ప్రశ్నిస్తూ, కాళేశ్వరం కూళేశ్వరం అయిందని అంటూ ఎద్దేవా చేశారు. అంతేకాక, హరీష్ రావు రాజకీయ భవిష్యత్తుపై సె-టైర్లు వేస్తూ - ‘నాలుగు ముక్కలాటలో ఏ పార్టీ తరపున పోటీ- చేస్తావ్ హరీశ్ రావూ అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్, బీజేపీల మధ్య నడుస్తున్న రాజకీయ నాటకాలను ప్రజలకు బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ పునర్నిర్మాణం ప్రభుత్వ ఎజెండా

(మొదటి పేజి తరువాయి)

ఆ తర్వాత పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా ప్రజలకు మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రావతరణ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. దశాబ్దాల పోరాటంతో తెలంగాణను సాధించుకున్నామని ఉద్ఘాటించారు. ఆవిర్భావ వేడుకల్లో ముఖ్యఅతిథిగా జపాన్‌లోని కితాక్యూషూ సిటీ మేయర్ టేకుచి పాల్గొన్నారు. దేశాన్ని 30 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడం లో తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నాం. అందుకే తెలంగాణ రైజింగ్- 2047 భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించాం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. తెలంగాణ రైజింగ్ మనల్ని నడిపించే మంత్రం. 2047నాటికి దేశంలోనే కాదు, ప్రపంచంలోనే తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. పారదర్శక పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉంటారని ఆశిస్తున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. సకల జనుల ఆకాంక్షలు నెరవేరిన రోజు తెలంగాణ ఆవిర్భావమని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రాన్ని పునర్నిర్మించే దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. రాష్ట్రం వచ్చి పదేళ్లయినా ఆకాంక్షలు నెరవేరలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి.. ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తాము అధికారం చేపట్టే నాటికి వ్యవస్థలు అస్తవ్యస్తంగా ఉన్నాయని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నేడు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులు,యువకులు, ఉద్యోగులు, మహిళలు, మేధావులు, కవులు, కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు... ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నా... ఈ రోజు రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన శ్రీమతి సోనియా గాంధీగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నా..స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేసుకున్నారు. డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలనే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలాం అని వివరించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటమే తమ ప్రభుత్వం లక్ష్యమని వ్యాఖ్యానించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. ఆడబిడ్డలకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని గుర్తుచేశారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వంలో రైతులకు ఉపయోగపడేలా భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని చెప్పారు. ధరణి కొందరికి చుట్టమైతే.. భూభారతి ప్రజలకు రక్షణ చట్టమని మఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.పాఠశాలల్లో మౌళిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించాం. దేశంలో అదానీ, అంబానీలతో పోటీ పడేలా మహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు- మహిళా శక్తి క్యాంటీ-న్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. తాము తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు అంతర్జాతీయ మార్కెట్‌లో మహిళా సంఘాలు పోటీ పడేలా హైటెక్ సిటీ- పక్కన శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను ఏర్పాటు చేశామని అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాదు, ఆ బస్సులకు వారిని యజమానులుగా మార్చే కార్యక్రమాలను చేపట్టాం. మహిళా సంఘాల ద్వారా 600 బస్సలు కొనుగోలు చేయించి.. ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే ఆలోచన చేశాం. ఇప్పటికే 150 బస్సులను వారికి అందజేసి రాష్ట్ర ఆర్థిక నిర్మాణంలో మహిళలను భాగస్వాములను చేస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్,200యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నాం. నిర్లక్ష్యానికి గురైన యూనివర్శిటీ లకు వీసీలను నియమించాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి పోటీ పరీక్షలు నిర్వహిస్తు న్నాం. విద్యా కమిషన్, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు- చేసుకున్నాం. సమాచార కమిషనర్లను, లోకాయుక్త, ఐఈ సభ్యులను నియమించుకుని, వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నాం. తెలంగాణ సమాజానికి పునాది మహిళలే. అందుకే కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే ఉక్కు సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్లు సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశామని తెలిపారు. రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు క్యూ ఆర్ కోడ్‌తో కూడిన ప్రత్యేక కార్డులు అందజేయాలని నిర్ణయించాం. వారికి ప్రతీ సంవత్సరం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ వివరాలతో పాటు- పూర్తి వివరాలను ఆ కార్డులో పొందుపరుస్తాం. రాష్ట్రంలో మహిళలు మహాలక్ష్మిలా మారి సగర్వంగా నిలబడాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రానికి రైతే వెన్నెముక. అందుకే రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశాం. కేవలం ఎనిమిది నెలల్లో 25లక్షల, 35వేల,964 మంది రైతులకు రూ.20,617 కోట్లు- రుణమాఫీ చేసి అన్నదాతల రుణం తీర్చుకున్నాం. రూ.15,333 కోట్లతో రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టు-బడి సాయాన్ని ఎకరాకు రూ.12వేలకు పెంచాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంతో భూమి లేని వ్యవసాయ కూలీల కుటు-ంబానికి ఏడాదికి రూ.12వేలు అందిస్తున్నాం. వరి ధాన్యానికి మద్ధతు ధరతో పాటు- సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నాం. దీనివల్ల రైతులకు అదనపు ఆదాయం లభించడమే కాకుండా రాష్ట్రంలో సన్నధాన్యం దిగుబడి భారీగా పెరిగింది. దీంతో 275 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచింది. పెరిగిన ధాన్యం ఉత్పత్తికి తగినట్టుగా రాష్ట్రవ్యాప్తంగా 8వేలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు- చేశాం. రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులు దళారుల బారిన పడకుండా చూస్తున్నాం. భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా భూ భారతి- 2025 చట్టాన్ని తీసుకువచ్చాం. భూహక్కుల రికార్డులు పక్కాగా నిర్వహించి, భూ యజమానులకు భరోసా కల్పిస్తున్నాం. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నాం అన్నారు. యువతే మన భవిష్యత్తు... అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన16 నెలల్లోనే 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి, నియామక పత్రాలను అందించాం. డీఎస్సీ ప్రకటించి 10వేల మందికి పైగా ఉపాధ్యాయులను నియమించాం. అంతర్జాతీయ పెట్టు-బడులు రావడంతో ప్రైవేట్ రంగంలో లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. వైద్యరంగంలో, పోలీస్, నీటిపారుదల, సింగరేణి కాలరీస్, ఇలా వివిధ రంగాల్లో ఖాళీలను భర్తీ చేస్తూ నిరుద్యోగులకు భరోసా కల్పిస్తున్నాం. సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు- చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతున్నాం. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాల్లో ప్రక్షాళనకు విప్లవాత్మక చర్యలు తీసుకున్నాం. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని మేం విశ్వసించాం. ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య ప్రమాణాలు పెంచేందుకు విద్యా కమిషన్‌ను నియమించాం. మెరుగైన విద్య వ్యవస్థ ఏర్పాటుకు సమగ్ర విధానాన్ని రూపొందించాలని కమిషన్‌ను ఆదేశించాం. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రీ స్కూల్ విధానం తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నాం. ప్రభుత్వ గురుకులాలు, హాస్టల్స్‌లో మెస్ చార్జీల సమస్యను పరిష్కరించాం. గతంలో ఎప్పుడూ లేని విధంగా డైట్ చార్జీలను 40శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచాం. పహల్గామ్ దాడుల ఘటనలో మన సైన్యానికి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ప్రకటించడమే ఇందుకు నిదర్శనం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ’భారత్ సమ్మిట్’ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాం. ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ వేదికగా మార్చాం. ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి దాదాపు 450 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అందించిన అలీన విధాన స్ఫూర్తితో ప్రపంచం ఎదుర్కొంటు-న్న అనేక సమస్యలపై సమ్మిట్‌లో చర్చించాం. భారత్ సమ్మిట్ వేదికగా తెలంగాణ రైజింగ్‌ను ప్రపంచం దృష్టికి తీసుకెళ్లాం. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రపంచ సుందరి పోటీ-లకు ఆతిథ్యం కల్పించాం. తెలంగాణ జరూర్ ఆనా అంటూ వందకు పైగా దేశాల నుంచి 72వ మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చారు. వారంతా తెలంగాణ చారిత్రక కట్టడాలను, టూరిస్ట్ ప్రదేశాలను సందర్శించి తెలంగాణ చారిత్రక వైభవాన్ని ప్రపంచ నలుదిశలా చాటారు. 2047 నాటికి భారతదేశం వందేళ్ల స్వాతంత్య్ర వేడుకలకు సిద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు, నగరపోలీస్ కమిషనర్ సివి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.10 లక్షల కోట్ల అప్పు చేసి సాధించిందేమిటి?

(మొదటి తరువాయి)

పరిస్థితికి తెలంగాణను దిగజార్చారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీజేపీ నాయకులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ భరతమాత, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ కోసం బలిదానాలు చేసిన అమరవీరులను స్మరించుకున్నారు. 4 కోట్ల మంది తెలంగాణ బిడ్డలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. “తెలంగాణ ఏర్పడి నేటికి 11 ఏళ్లయినా ఆశించిన లక్ష్యాలు నెరవేరలేదు. తెలంగాణ



ప్రజల బతుకులు పెనం మీదనుండి పొయ్యిలో పడ్డట్లయింది. తెలంగాణ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారింది” అని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణ ధనిక రాష్ట్రం. మిగులు రాష్ట్రగా ఉన్న తెలంగాణ కేసీఆర్ పాలనలో 7 లక్షల కోట్ల అప్పు చేస్తే... ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనా పుణ్యమా అని ఆ అప్పు దాదాపు 10 లక్షల కోట్ల రూపాయలకు చేరింది. రాష్ట్రంలో పుట్టబోయే ప్రతి బిడ్డ తలపైన 2 లక్షల రూపాయలకుపైగా అప్పు భారం మోపారు. ఉద్యోగులకు జీతాలు కూడా ఇయ్యలేని పరిస్థితి నెలకొనడంతోపాటు అప్పు కూడా పుట్టని పరిస్థితికి తెలంగాణకు తీసుకురావడం దుర్మార్గం”అని విమర్శించారు. “లక్షల కోట్ల రూపాయల అప్పు చేసినా 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామనే హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేక పూర్తిగా చేతులెత్తేసింది. రైతుల, మహిళల, నిరుద్యోగుల, వృద్ధుల, ఉద్యోగుల, విద్యార్థులుసహా అన్ని వర్గాల ఆశలను కాంగ్రెస్ పార్టీ అడియాశలు చేసింది. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో సాధించిందేమైనా ఉందంటే... అది గుండు సున్నా...ఇంకా కాంగ్రెస్ భాషలోనే చెప్పాలంటే ‘గాడిద గుడ్డు’ మాత్రమే సాధించింది”అని ఎద్దేవా చేశారు.

**2025 జూన్ 3, మంగళవారం తెలుగు పంచాంగం**




**మాసం - పక్షం**
మాసం: జ్యేష్ఠమాసం (అమాంత)
పక్షం: శుక్లపక్షం
**తిథి**
అష్టమి: జూన్ 2, రాత్రి 8:35 నుండి జూన్ 3, రాత్రి 9:56 వరకు
నవమి: జూన్ 3, రాత్రి 9:56 నుండి జూన్ 4, రాత్రి 11:54 వరకు
**నక్షత్రం**
పుబ్బ: జూన్ 2, రాత్రి 10:55 నుండి జూన్ 4, తెల్లవారుజామున 12:58 వరకు
**సూర్యోదయం - సూర్యాస్తమయం**
సూర్యోదయం: ఉదయం 5:44
సూర్యాస్తమయం: సాయంత్రం 6:43
**చంద్రోదయం - చంద్రాస్తమయం**
చంద్రోదయం: ఉదయం 11:33
చంద్రాస్తమయం: రాత్రి 12:24 (జూన్ 4)
**శుభ సమయాలు**
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:40 నుండి 12:32 వరకు
అమృతకాలం: సాయంత్రం 6:02 నుండి 7:46 వరకు
**అశుభ సమయాలు**
రాహుకాలం: మధ్యాహ్నం 3:22 నుండి సాయంత్రం 5:00 వరకు
యమగండం: ఉదయం 8:50 నుండి 10:28 వరకు
గులిక కాలం: మధ్యాహ్నం 12:06 నుండి 1:44 వరకు
దుర్ముహూర్తం: ఉదయం 8:11 నుండి 9:03 వరకు, రాత్రి 11:00 నుండి 11:44 వరకు
వర్జ్యం: ఉదయం 7:36 నుండి 9:21 వరకు

# రాష్ట్ర ఏర్పాటుకు తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా దీక్షపూని తెలంగాణ సాధించిన తెలంగాణ సాధకుడు కేసీఆర్

**-బీఆర్ఎస్ కడ్తాల్ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్**

**కడ్తాల్, జూన్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ మండలం స్థానిక పాలసీతలీకరణ ఆవరణలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కడతారు మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా భారత త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరణ చేసి తర్వాత టిఆర్ఎస్ పార్టీ జెండాను స్థానిక మండల పార్టీ అధ్యక్షులు పరమేష్ స్థానిక మండల నాయకులతో



కలిసి ఆవిష్కరించడం జరిగింది.. అనంతరం కేక్ కట్ చేసి పంచి పెట్టడం జరిగింది. ఈ యొక్క వేడుకలను పురస్కరించుకొని నాయకులు 14 సంవత్సరాలు నిర్విరామ ఉద్యమం చేసి ఎన్నో ఆటంకాలు ఆటుపోట్ల ఎదుర్కొని ఆంధ్ర పాలకులు చేస్తున్న దోపిడీని రాష్ట్ర ప్రజలకు వివరించి భారతదేశంలోని కనివిని ఎరుగని రీతిలో ఉద్యమాన్ని ముందుండి నడిపించిన నాయకుడు కేసీఆర్ గారిని తెలియజేశారు.కెసిఆర్ ఉద్యమ పటిమతోనే ఆనాటి కేంద్ర కాంగ్రెస్ నాయకుల మెడలు వంచి రాష్ట్రాన్ని సాధించిన కారణజన్ముడని తెలియజేశారు.సాధించుకున్న తెలంగాణను 10 సంవత్సరాలలో బంగారు తెలంగాణకు బాటలు వేసి అభివృద్ధి పనులు ఎన్నో చేశారని నిరుపేద ప్రజలకు అనేక పథకాలను చేరవేశారని ఆయన అన్నారు.

## కొండారెడ్డిపల్లి లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-జెండాని ఆవిష్కరించిన పంచాయతీ కార్యదర్శి బి.స్వరూప్ కుమార్**



**కేశంపేట్,జూన్ 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కేశంపేట్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో 11వ తెలంగాణ ఆవిర్భవన దినోత్సవం సందర్భంగా కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీలో జెండా కార్యక్రమం చేయడం జరిగింది. అందులో పాల్గొన్న కొండారెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శి బి. స్వరూప్ కుమార్,కారోబార్ రాజు, మాజీ సర్పంచ్ పోలేపోగు రాజు, మాజీ డిప్యూటీ సర్పంచ్ పెబ్బే శివకుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ కుమ్మరి శేఖర్ అంగన్వాడి టీచర్ జగదీశ్వరి బాయ్ ఆశ వర్కర్ సుజాత సూరం పార్వతమ్మ త్రిప్పిశెట్టి సుదర్శన్ కుమ్మరి సత్యనారాయణ బుర్రి మల్లేష్ గౌడ్, కానం ప్రేమ్ కుమార్ గౌడ్, కుమ్మరి దశరథ్, వట్టెల లింగం, ఏర్పుల లింగం, బండ మల్లేష్, గౌతపురం శ్రీకాంత్, ఆకుల నాగయ్య, హంసమ్మ, కావాలి పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు మరువలేనివి



**యాచారం,జూన్ 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా యాచారం మండల కేంద్రంలో నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొప్పు బాష పాల్గొని మాట్లాడుతూ... నీళ్లు, నిధులు, నియామకాలు కోల్పోతున్నామని ఉద్దేశ్యం తో చాలా మంది పోరాట ఫలితంగా ఏర్పడ్డా తెలంగాణ రాష్ట్రము 10 సంవత్సరాలు తెరాస పాలనలో 16 నెలలకు పైగా కాంగ్రెస్ ప్రభుత్వం లో పూర్తిగా నాశనం అయిందని, తెలంగాణ లో రాబోయేది బిజెపి ప్రభుత్వమని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే సత్తా నరేంద్ర మోడీ సారథ్యంలో బిజెపియేనని అన్నారు.ఈ కార్యక్రమం లో బిజెపి మాజి మండల అధ్యక్షులు తాంద్ర రవీందర్ ఓబీసీ రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్,మాజి సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్,బిజెపి సీనియర్ నాయకులు నాయిని పాండు రెడ్డి,ముదిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, విరబొమ్మల శ్రీనివాస్ గుప్త, వి .సంతోష్ గుప్త, రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నడుకుడి కృష్ణ,యువ మోర్చా, బీసీ మోర్చా అధ్యక్షులు బూతరాజు నాగరాజు, పల్లపు నరేష్ నాయకులు కొండాపురం నాగరాజు, సంగేమ్ శ్రీనాథ్,కుంచారం సందీప్, జపాలా శ్రీనివాస్, రెడ్డి,వంగూరీ సాయి, నితిన్,జపాలా శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు .

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


ప్రభుత్వ పాఠశాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ చేస్తున్న HM ఉదయ శ్రీ


పంచాయితీ కార్యదర్శి డి.కిషన్ నాయక్

**మేడిపల్లి,జూన్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం మేడిపల్లి లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో వద్ద సిఐ కృష్ణంరాజు జాతీయ జెండా ఎగురవేశారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలు ఉదయశ్రీ తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి జెండా ఎగురవేసి తెలంగాణ విశిష్టతను వివరించారు. మేడిపల్లి- నక్కర్త గ్రామాల్లోని పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ సెక్రటరీ డి.కిషన్ నాయక్ జెండా ఎగరవేశారు. ఈ సంధ్బంగా మాట్లాడుతూ, ఎన్నో త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో వేగంగా




అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వాములై పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగులు రాజ్యలక్ష్మి , విజయ, మరియు కరోబర్ రాము, పీఆర్జీ ఫౌండేషన్ అధ్యక్షులు ప్రొద్దుటూరి రవీందర్ గుప్త,హైమవతి, ఆశ వర్కర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరణ చేస్తున్న సిఐ కృష్ణంరాజు

## మాల్ లో తెలంగాణ అవతరణ దినోత్సవం



**యాచారం , జూన్ 02(నీలగిరి ఎక్స్‌ప్రెస్ ):**
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం యాచారం మండలంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాల్ గ్రామపంచాయతీ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించిన స్పెషల్ ఆఫీసర్ శ్రీలత . ఈకార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ రాజు యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఉపాధ్యక్షులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్ నాయకులు కొప్పుల వెంకటేష్ గౌడ్ జక్కర్త నర్సింహా కారోబార్ చెల్లి ప్రవీణ్ కుమార్ అటెండర్ బట్టు యాదయ్య గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



**కల్వకుర్తి, జూన్ 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కల్వకుర్తి పట్టణంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో డీఎస్పీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా డీఎస్పీ కార్యాలయంలో జాతీయ జెండాను డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు ముందుగా ప్రొఫెసర్ జయశంకర్,తెలంగాణ తల్లీ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సీఐ నాగార్జున,ఎస్సై లు మాధవ రెడ్డి,రాంచందర్ జి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మూడు దశల్లో బీహార్ ఎన్నికలు..?

(మొదటి పేజి తరువాయి)

ను దృష్టిలో ఉంచుకొని ఎన్నికలను షెడ్యూల్ చేయనున్నట్లు ఎన్నికల సంఘం వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా నివేదించింది.కాగా, బీహార్ అసెంబ్లీ పదవీకాలం నవంబర్ 22తో ముగియనుంది. అంతకంటే ముందే ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే ఎన్నికల సన్నాహాలను పర్యవేక్షించేందుకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఈనెలలోనే బీహార్‌ను సందర్శించనున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. త్వరలోనే ఎన్నికల తేదీలను ప్రకటించే అవకాశం ఉంది. 2020 బీహార్ ఎన్నికలు మూడు దశల్లో జరిగాయి. అక్టోబర్ 28, నవంబర్ 3, నవంబర్ 7 తేదీల్లో ఓటింగ్ జరిగింది. నవంబర్ 10న ఎన్నికల ఫలితాలు ప్రకటించారు. ఆ ఎన్నికల్లో బీజేపీ, జేడీయూ నేతృత్వంలోని కూటమి భారీ విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.



## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.

అన్నివేళలా మీతో పాటు ఉంటుంది

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

**మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!**

# ఇంజినీరింగ్ కోర్సుల ఫీజులు పెంచొద్దు

- బకాయిలు చెల్లించకుండా ఫీజులు పెంచితే యుద్ధమే
- సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్



హైదరాబాద్,జూన్ 02 (నీలగిరి ఎక్స్ ప్రెస్) రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలలో ఫీజులు పెంచాలన్న ప్రతి పాదనను వెనక్కి తీసుకోవాలని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ డిమాండ్ చేశారు. బి-కేటగిరి సీట్ల ను ఆన్లైన్ కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయాలని డాక్టర్ చంటి ముదిరాజ్ డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్ లో విద్యార్థులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. డొనేషన్లు తీసుకునే కళాశాలలపై చర్యలు చేపట్టాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీజుల పెంపునకు తెలంగాణ అడ్మిషన్ ఫీజు రెగ్యు లేటరీ కమిటీ ప్రతిపాదించిన నిర్ణయాన్ని ఉపసంహరించు కోవాలని అన్నారు. కాలేజీలో ఫీజులు పెంచుతుంటే.. రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల బకాయిలు ఇవ్వకుండా, ఫీజులు పెంచడం ఎంతవరకు సమంజసం అని చంటి ముదిరాజ్ ప్రశ్నించారు.లక్షల్లో ఫీజులు పెంచుతూ ఫీజుల ఫీజురీయింబర్స్మెంట్ మాత్రం పెంచకుండా ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులపై లక్షలాది రూపాయల భారం మోపుతూ పేద విద్యార్థులను చదువుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయలు బడా కాంట్రాక్టర్లకు ఇస్తూ పేద విద్యార్థులు చదువుకునేందుకు ఫీజు బకాయిలు చెల్లించకపోవడం ప్రభుత్వ మొండి వైఖరికి నిదర్శనమని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి విద్యార్థులకు అది చేస్తాం ఇది చేస్తామని గొప్పలు చెప్పి ఇప్పుడు పేద విద్యార్థుల ఫీజు బకాయిలు ఇవ్వ కుండా కాలేజీ ఫీజులు లక్షల్లో పెంచడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇంజినీరింగ్ కాలేజీల ఫీజులు పెంచకుండా నిరోధించాలని, పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి నిరసనలు రాస్తారోకోలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని చంటి ముదిరాజ్ హెచ్చరించారు.

## బాటసింగారం పండ్ల మార్కెట్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

జాతీయ జెండా ను ఆవిష్కరించిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి





ఇబ్రహీంపట్నం , జూన్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్ ) తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిలుక మధుసూదన్ రెడ్డి బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు.. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. అమరుల ఆశయ సాధన కోసం అందరం తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో పునరంకితమవుదామని చిలుక మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్.భాస్కర చారి,మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి ఎల్.శ్రీనివాస్, పాలకవర్గం సభ్యులు అంజయ్య, మచ్చేందర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్త, ఇబ్రహీం తో పాటు మార్కెట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## డల్లాస్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి


-కేటీఆర్ కి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- ఎమ్మెల్సీగా ఎన్నికై నేటికి సంవత్సరం పూర్తి చేసుకున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- నవీన్ రెడ్డిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్



షాద్ నగర్, జూన్ 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్) అమెరికాలోని డల్లాస్ లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ మరియు బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలకు ముఖ్య అతిదిగా హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కేటీఆర్ కి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అదే సమయంలో నవీన్ రెడ్డి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీగా ఎన్నికై నేటికీ సంవత్సరం పూర్తి కావడంతో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని కేటీఆర్ అభినందిస్తూ 2023 సాధారణ ఎన్నికల తర్వాత పాలమూరులో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీ గా నీ గెలుపుతో నాయకులకు కార్యకర్తలకు ఎంతో ధైర్యాని పెంచిందని శుభాకాంక్షలు తెలియజేశారు.రానున్న రోజుల్లో మరిన్ని పదవులు అధిరోహించాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని ఆశీర్వదించారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..

## తెలంగాణ అభివృద్ధి నినాదంతో ముందుకెళ్తున్నాం

-షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్
-షాద్ నగర్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం
- ఆయా ప్రభుత్వ శాఖలలో ఘనంగా వేడుకలు
-హాజరైన ప్రజాప్రతినిధులు నాయకులు, పుర ప్రముఖులు
- అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం
-ఎంపీడీవో కార్యాలయంలో "గాంధీ ఫోటో లేదని" బైఠాయించిన నాగిళ్ళ గోపాల్ గుప్త
-సెల్ ఫోన్లో జయ జయహే తెలంగాణ గీతం వినిపించిన ఎంపీడీవో
-రాష్ట్ర దినోత్సవ వేడుకల్లో కానరాని షాద్ నగర్ పోలీసుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం
-సీఐ ఎక్కడ అంటూ కార్యకర్తలను ప్రశ్నించిన ఎమ్మెల్యే





షాద్ నగర్, జూన్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్) తెలంగాణ అభివృద్ధి నినాదంతో రాష్ట్ర ఆర్థిక వృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఉద్ఘాటించారు. దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచేలా.. భవిష్యత్ ప్రణాళికలు సీఎం రేవంత్ రెడ్డి సారాధ్యంలో రూపొందిస్తున్నామని శంకర్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఎమ్మెల్యే శంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆర్డీవో కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, గ్రంథాలయం, ఎంపీడీవో కార్యాలయం, రెవెన్యూ కార్యాలయం తదితర కార్యాలయాలలో ఎమ్మెల్యే శంకర్ ఆవిర్భావ వేడుకలకు హాజరయ్యారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వేడుకలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ప్రజల పోరాటంతో పన్నెండో సంవత్సరంలోకి తెలంగాణ అడుగుపెడుతోందని చెప్పారు. తెలంగాణ రైజింగ్ నినాదంతో తమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక వృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటించారు. దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలిచేలా.. భవిష్యత్ ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఎమ్మెల్యే శంకర్ పేర్కొన్నారు.

### గాంధీ ఫోటో పెట్టలేదని నిరసన

మహాత్మా గాంధీ ఫోటోలు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన తెలంగాణ వేడుకల్లో పెట్టలేదని సీనియర్ కాంగ్రెస్ నేత తెలంగాణ మొదటి దశ ఉద్యమకారుడు నాగిళ్ల గోపాల్ గుప్తా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తదితర పుర ప్రముఖులు హాజరయ్యారు ఆ సమయంలో స్థానిక ఎంపీడీవో అధికారి బన్సీలాల్ నిర్లక్ష్యంగా గాంధీ ఫోటో పెట్టలేదు. గాంధీ ఫోటో పెట్టకపోవడం ఏమిటని నాగిళ్ల గోపాల్ గుప్త నిలదీశారు. ఈ సందర్భంగా జండా ఆవిష్కరణ ముందు ఆయన నిరసన వ్యక్తం చేస్తూ బైఠాయించారు. దీంతో ఎమ్మెల్యే ఎంపీడీవో తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

### సెల్ ఫోన్ లో రాష్ట్రీయ గీతం ఆలాపన

ఫరూక్ నగర్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన రాష్ట్ర అవతరణ వేడుకల్లో గాంధీ ఫోటో పెట్టలేదని నిరసన జరుగుతుండగానే ఎమ్మెల్యే శంకర్ తదితరులు గోపాల్ గుప్తను నచ్చజెప్పి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అయితే మరోసారి ఎంపీడీవో బన్సీలాల్ నిర్వాకం వెలుగు చూసింది. ఈ సమయంలో రాష్ట్రీయ గీతాన్ని మైక్ సెట్ ద్వారా ఏర్పాటు చేయాల్సి ఉండగా అధికారి ఆ విధంగా ఏర్పాటు చేయలేదు. కేవలం సెల్ఫోన్లో చిన్నగా ఎవరికి వినిపించకుండా జాతీయ గీతాన్ని ప్లే చేశారు. ఇదేమి పద్ధతిని ఎమ్మెల్యే శంకర్ ఎంపీడీవో చేష్టలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులకు ఇలాంటి పనికిమాలిన స్వేచ్ఛ అవసరం లేదని ఆయన అనుచరులతో సంభాషించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హెచ్చరించారు.

### కానరానీ పోలీసుల తీరుతో అసంతృప్తి

షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో జరిగిన తెలంగాణ వేడుకలకు ఆయా ప్రభుత్వ శాఖల వద్ద ఏర్పాట్లు చేసిన సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. అనవైతి ప్రకారం అదేవిధంగా ఇతర అవసరాల దృష్ట్యా స్థానిక పోలీసులు ఎమ్మెల్యేకు బందోబస్తు తో పాటు ఆయా ప్రభుత్వ శాఖల్లో గౌరవ వందనం ఇవ్వాల్సిన అవసరం ఉన్న సందర్భంగా పోలీసులు ఎక్కడ కనరాలేదు.

సీఐ విజయ్ కుమార్ ఎక్కడ అని ఎమ్మెల్యే తదితర అనుచరులు ప్రజాప్రతినిధులు ప్రశ్నించారు. రాలేదని సమాధానం చెప్పగా మండల రెవెన్యూ కార్యాలయంలో ఆర్డీవో కార్యాలయంలో గౌరవ వందనం లేదా అని ఎమ్మెల్యే రుసరుసలాడారు. దీంతో వెంటనే అక్కడే ఉన్న ప్రజాప్రతినిధులు పోలీసులకు ఫోన్ చేశారు ఇదేం పద్ధతి అని ప్రశ్నించారు. మరి అంత స్వేచ్ఛ మంచిది కాదని హితవు పలికారు. గత వేడుకలు పోలీసు అధికారులు రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకోవడం అదేవిధంగా ఆయా ప్రభుత్వ కార్యాలయాలు అవసరమైన చోట గౌరవ వందనం ఇచ్చే ఆనవాయితీ ఉండేది. అయితే పోలీసు జాడ కనిపించకపోవడంతో ఎమ్మెల్యే సీరియస్ అయ్యారు. ఎమ్మెల్యే కార్యాలయం నుండి పోలీసు శాఖకు ఫోన్ వెళ్లలేక వారు రాకపోవడంతో వారి తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భీష్మ కిష్టయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, కాంగ్రెస్ నాయకులు రఘు, శ్రీకాంత్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, మొహమ్మద్ ఇబ్రహీం, చెంది తిరుపతిరెడ్డి, చెన్నయ్య, అగ్గనూర్ బస్వం, అందే మోహన్, సర్వర్ పాషా, సోలిపూర్ శ్రీశైలం గౌడ్, జంగారి రవి, మంచిరేవుల అశోక్, లింగారెడ్డిగూడెం అశోక్, సురేష్ గౌడ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు..

## వైమానిక రవాణా పరిశ్రమలో భారత్ కీలక పాత్ర

(మొదటి పేజి తరువాయి)

అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 42 ఏళ్ల తర్వాత దేశంలో జరుగుతున్న గ్లోబల్ ఎయిర్‌లైన్స్ గ్రూప్ ఐఏటీఏ వార్షిక సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2030 నాటికి నిర్వహణ, మరమ్మతు, ఓవర్‌హాల్ సెగ్మెంట్ పరిమాణాన్ని 4 బిలియన్ డాలర్లకు పెంచడమే లక్ష్యంగా పెట్టు-కున్నట్లు- తెలిపారు. ప్రపంచ వాయు రవాణా పరిశ్రమలో భారత విమానయాన రంగం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఈ రంగంలో భారీ పెట్టు-బడులకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశీయ పౌర విమానయాన మార్కెట్ భారత్‌దే. భారత్‌ను ప్రపంచం కేవలం విమానయాన మార్కెట్‌గా మాత్రమే కాకుండా వాల్యూ చైన్ లీడర్‌గా చూడాలని కోరుకుంటున్నాం. మా దిశ సరైంది. మా వేగం సరైంది.. అందువల్ల మేం శరవేగంగా ముందుకు దూసుకెళ్లడాన్ని కొనసాగిస్తాంఅన్నారు. ప్రపంచ స్థాయ




విమానాశ్రయాల్లో భారత్ పెట్టుబడులు పెడుతోందన్న ప్రధాని.. విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 162కి పెరిగిందన్నారు. ఉడాన్ పథకం విజయవంతం కావడం భారత పౌర విమానయాన రంగంలో ఒక సువర్ణాధ్యాయమని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి రామ్మోహన్ నాయుడుకూడా పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- గుర్రం కేశవులు



**ఆమనగల్లు, జూన్ 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పేదవారి సొంత ఇంటి కలను నిజం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించిందని ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని చంద్రన్ పల్లి తండాలో సోమవారం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించి. ముగ్గు పోసి ఇంటి పనులను ప్రారంభించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకోగా, మరో అదనంగా 1000 ఇండ్లు ఎమ్మెల్యే మంజూరు చేయించారని తెలిపారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలు అందించడంలో అవినీతికి తావు లేదని కేశవులు పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించిందని, గృహ జ్యోతి పథకంతో 200 యూనిట్లను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకొని రూ 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో తండావాసులు రాగ్య నాయక్, శ్రీను నాయక్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేశంపేట్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

-తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేద్దాం
- కేశంపేట్ మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి






**కేశంపేట, జూన్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కేశంపేట మండల కేంద్రంలో ఈరోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఎంపీడీవో మరియు ఎంఆర్ఓ ఆఫీస్ నందు స్థానిక ఎమ్మార్వో మరియు ఇంచార్జ్ ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కేశంపేట మండలం నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

**తూప్రాన్, జూన్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా తూప్రాన్ పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని మున్సిపల్ ప్రాంతాలను నివాసయోగ్యమైన, స్థిరమైన, మరియు పర్యావరణ, అనుకూలత నగరాలుగా అభివృద్ధి చేయడం కొరకు పట్టణంలో నివసించే ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచి ప్రజలకు మెరూగైన సౌకర్యాలను కల్పించే మంచి ఉద్దేశంతో, ఒక్క అడుగు మార్పు కొరకు అనే నినాదంతో జూన్ 2వ తేదీ నుండి సెప్టెంబర్ 10వ తేదీ వరకు 100 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య మరియు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తదనంతరం తూప్రాన్ పట్టణంలో 100 రోజుల ప్రత్యేక ప్రణాళికలో భాగంగా




ప్రభుత్వం చెయ్యదలచిన పనులను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లెర్ల రవీందర్ గుప్తా, మాజీ కౌన్సిలర్లు శ్రీశైలం గౌడ్, జిన్నా భగవాన్ రెడ్డి, రవీందర్ రెడ్డి,



బాణాపురం రాజు, మామిడి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిండ్ల కృష్ణ, నేతా మహేందర్ రెడ్డి, కొక్కొండ నరసింహ రెడ్డి, నాగరాజుగౌడ్, కార్యాలయ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



**మోహన్ నగర్, జూన్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మోహన్ నగర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా బీఆర్ఎస్వీ అధ్యక్షుడు జి. పాండు గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగురవేసి, మిఠాయి పంచుతూ రాష్ట్ర అవతరణ సంబరాలను జరిపారు. ఈ కార్యక్రమానికి కొత్తపేట మాజీ కార్పొరేటర్ సాగర్ రెడ్డి మరియు బీఆర్ఎస్వీ జిల్లా పార్టీ ఇన్‌చార్జ్ జహీర్ ఖాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాండు గౌడ్ మాట్లాడుతూ, "పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు అవతరణ వేడుకలను నిర్వహించాం. 25 ఏళ్ల క్రితం కేసీఆర్ స్థాపించిన టీఆర్ఎస్, ఆయన నాయకత్వంలోని ఉద్యమాల వల్ల తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ అభివృద్ధి – కేసీఆర్ నేతృత్వంలోని విజయ యాత్ర. పాండు గౌడ్ మాట్లాడుతూ, గత పదేళ్లలో తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన మహానేత కేసీఆర్ అని కొనియాడారు. అలాగే, కాంగ్రెస్ పాలన రాష్ట్రాన్ని తీవ్రంగా క్షీణింపజేసిందని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో భాస్కర్, శ్రీను, వెంకట్ పూలకంటి, సంజీవ్ తదితర నాయకులు పాల్గొన్నారు. వారు తెలంగాణ రాష్ట్ర సాధనలో బీఆర్ఎస్ పార్టీ విశేషమైన పాత్ర పోషించిందని గుర్తుచేశారు.

# ఐతుపల్లి గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవం





**పెగడపల్లి, జూన్ 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం అయితుపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ శాఖ పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ మహేందర్ రెడ్డి ఎస్సై రవికుమార్ గ్రామ పంచాయతీ కార్యదర్శి మంజుల గ్రామ శాఖ అధ్యక్షులు మూల రాంరెడ్డి, రాకేష్ గౌడ్, తడగొండ రాజు,తడగొండ కుమార్,జితేందర్ గౌడ్,అంజయ్య, మేకల మల్లయ్య, తిరుపతి సాగర్ తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# జాతీయ జెండా ఆవిష్కరించిన ఇన్చార్జి జిల్లా జడ్జి సాధన.

**కరీంనగర్, జూన్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా కోర్టులో ఇంచార్జీ జిల్లా జడ్జి డి సాధన జాతీయ జెండాను ఆవిష్కరించారు. సోమవారం కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలో పోలీసువందనం స్వీకరించిన అనంతరం ఇంచార్జీ జిల్లా జడ్జి సాధన జాతీయ జెండాను ఆవిష్కరించారు. జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ న్యాయవాదులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తులు, సబ్ కోర్ట్ న్యాయమూర్తులు, డిఎల్ యస్ఏ సెక్రెటరీ వెంకటేష్, మెజిస్ట్రేట్లూ ,జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మాధవి ,కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లింగంపల్లి నాగరాజు, కార్యవర్గ సభ్యులు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# గజ్వేల్ నియోజకవర్గంలో వైట్ టీ షర్ట్ మూవ్మెంట్





**గజ్వేల్, జూన్ 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గంలో వైట్ టీ షర్ట్ మూవ్మెంట్ సమాజ అభివృద్ధి కార్యకలాపాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ నియోజకవర్గంలోని కొన్ని విగ్రహాలకు రంగు వేయడం జరిగింది. ఇందులో వర్గల్ మండల



కేంద్రంలో వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి, వర్గల్ మండలం అంబర్పేట గ్రామంలో మహాత్మా గాంధీ విగ్రహానికి, మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ గారి విగ్రహానికి, తూప్రాన్ మున్సిపాలిటీ పోతారాజుపల్లి లోని మహాత్మా గాంధీ విగ్రహానికి, ప్రజ్ఞాపూర్ లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి రంగు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ సాధనలో సీపీఐ అచంచల పోరాటం

**కరీంనగర్, జూన్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సీపీఐ కీలకమైన పాత్ర పోషించిందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి వెంకటస్వామి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, సోమవారం సీపీఐ కరీంనగర్ జిల్లా కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు అన్యాయం జరిగిందని, నీళ్లు, నిధులు, నియామకాలు విషయంలో తీవ్రమైన వివక్ష కొనసాగిందని వెంకటస్వామి గుర్తుచేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం సీపీఐలికుల, మత భేదాలకు అతీతంగా అచంచల పోరాటాలు సాగించిందని, ఈ ఉద్యమంలో ప్రజలను చైతన్యపరచి, వారి హక్కుల సాధనకు ముందుండి నడిపించిందని వివరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ ప్రజల ఆశయాలు




నెరవేరలేదని, పాలకులు మారినా ప్రజల బ్రతుకుల్లో సరైన మార్పు కనిపించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, దున్నేవారికి భూమి, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇంకా కలగకపోవడం దురదృష్టకరమని, పాలకులు చేసిన వాగ్దానాలను అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరో ఉద్యమానికి సీపీఐ సిద్ధమవుతోందని అన్నారు.

సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సీపీఐ గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఒకే మాటపై పోరాడిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని,ప్రజా హక్కుల సాధన కోసం సీపీఐ మళ్లీ ఉద్యమ బాట పట్టాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమంలో జరిగిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ, భవిష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత బలమైన ఉద్యమం అవసరమని తీర్మానించారు.

# కరీంనగర్ నుండి వచ్చే మురికినీరుతో బొమ్మకల్ పంట పొలాలకు , భూగర్భ జలాలకు తీవ్ర నష్టం కలుగుతుంది.

-మురికి నీరును మళ్ళించడానికి చర్యలు తీసుకోండి, డ్రైనేజీ సిస్టం, సిసి రోడ్డు ఏర్పాటు చేయండి ...
-కేంద్ర మంత్రి బండి సంజయ్, మున్సిపల్ కమిషనర్ ను కలిసి గోడును విన్నవించిన బొమ్మకల్ ప్రజలు , మాజీ ఎంపీటీసీ దాడి సుధాకర్ ...



**కరీంనగర్, జూన్ 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే మురికి నీరు మానేరు వాగులోకి మళ్ళించడంతో తీవ్రసమస్యలుతలెత్తుతున్నాయని, ముఖ్యంగా వాగు సమీపాన ఉన్న బొమ్మకల్ ప్రాంత రైతులు పంట నష్టపోయే పరిస్థితులుతలెత్తయని , భూగర్భజలాలుకలుషితమవుతున్నాయని బొమ్మకల్ ప్రజలు, మాజీ ఎంపిటిసి దాడి సుధాకర్ శనివారం రోజున కేంద్ర మంత్రి బండి సంజయ్ , కరీంనగర్ మున్సిపల్ ను కలిసి తమ సమస్యను విన్నవించారు. కరీంనగర్ పట్టణంలోని అనేక ప్రాంతాలలోని మురికి నీరు పూర్తిగా మానేరు వాగులోకి వస్తుందని , దీంతో మురికి నీరంతా వాగులోనే నిలిచి తీవ్ర దుర్గంధం వెదజల్లడమే కాకుండా, భూగర్భ జలాలు కలుషితమయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు . వాగు సమీపాన పంట పొలాలు కలిగిన రైతులు కుంటలుగా మారిన మురుగునీరు మీదుగా నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చిందన్నారు. ఇక్కడి ప్రాంతంలోని మురికినీరు వాగులోకి ఇంకిపోవడంతో పంట పొలాల బావులు, బోర్ల నుండి వచ్చే నీరు కూడా కలుషితమై దుర్గంధంతో వస్తున్నాయని, దీంతో పంటలు పండే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బొమ్మకల్ ప్రాంతం భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని , దీంతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందన్నారు. అందుకే కరీంనగర్ పట్టణం నుండి వాగులోకి వస్తున్న మురికి నీరును మళ్ళించడానికి తగిన చర్యలు తీసుకొని, డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేసి, ఇక్కడి ప్రాంతంలో రైతులు తమ పొలాలకు వెళ్లడానికి సిసి రోడ్డు కూడా ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను బొమ్మకల్ ప్రాంత ప్రజల పక్షాన మాజీ ఎంపీటీసీ దాడి సుధాకర్ ఈ సందర్భంగా కోరారు.

# పెద్దపులి నాగారం గ్రామంలో హైస్కూల్ లో జెండా ఆవిష్కరణ

-ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్

**మహేశ్వరం,జూన్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని, పెద్దపులి నాగారం హైస్కూల్లో ఆవరణలో ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎందరో అమరుల త్యాగాలు, సబ్బండ వర్గాల కృషి కారణమయ్యాయన్నారు. ఈ రాష్ట్ర ఫలాలను ప్రతీ పౌరుడూ అనుభవించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి" అని అభిప్రాయపడ్డారు .తెలంగాణ తొలి మరియు మలి ఉద్యమాల్లో ప్రాణత్యాగం చేసిన అమరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ, కళాకారులు, న్యాయవాదులు, ప్రజాస్వామిక వేత్తల పాత్ర ఎంతో ప్రాధాన్యత




కలిగిందని" గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలు తెలియజేస్తూ, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో. ప్రధానోపాధ్యాయులతో పాటు స్కూల్ టీచర్స్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేద ఇంటి పైకప్పు నిర్మాణానికి ట్రస్టుల ద్వారా ఆర్థిక సహాయం...



**కడ్తాల్, జూన్ 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కడ్తాల్ మండలం 13వ వార్డు కు చెందిన ముసలి నరసింహ నిరుపేద కుటుంబానికి చెందిన వారు అని స్థానిక యువకుల నుండి విషయం తెలుసుకుని వారి ఇంటి పైకప్పు నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా 10000,రూపాయలు గంప లక్షమయ్య చారిటబుల్ ట్రస్టు ద్వారా 5000 రూపాయలు .మొత్తం 15000 రూపాయలు స్థానిక నాయకుల చేతుల మీదుగా ట్రస్టు చైర్మన్ గంప వెంకటేష్ గారు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వెంకటేష్ గారు మాట్లాడుతూ నిరుపేదలకు కల్వకుర్తి నియోజక వర్గంలో ఎక్కడ ఆపద వచ్చిన మా ట్రస్టుల ద్వారా మా వంతుగా సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.ఇప్పటికే నిరుపేద కుటుంబాలకు ఇళ్ల నిర్మానాలు,నిరుపేద గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ,నిరుపేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించడం,క్రీడాకారులకు ఆట వస్తువులు అందుచేత, ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని మాట్లాడడం జరిగింది..ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పరమేష్,మాజీ కడ్తాల్ సర్పంచ్ రాష్ట్ర సర్పంచ్ల సంఘం అధ్యక్షులు గూరీదూరు లక్ష్మీ నరసింహారెడ్డి, మండల రైతు అధ్యక్షులు జోగు వీరయ్య, మాజీ ఎంపీటీసీలు లచ్చి రామ్ నాయక్, బోప్పిడి గోపాల్ బండి చంద్రమౌళి, మాజీ సర్పంచులు రవీందర్ రెడ్డి, జంగయ్య యాదయ్య, గ్రామ రైతు అధ్యక్షులు మంగళపల్లి నరసింహ, గ్రామ కమిటీ అధ్యక్షులు రమేష్, కడ్తాల్ గ్రామ అధ్యక్షులు కొప్పు కృష్ణ, యువజన నాయకులు సిద్ది గారి సురేష్ ఒగ్గు మహేష్ సిద్దిగారి వెంకటేష్ ముసలి మహేష్, సిద్ది గారి దాసు, మహేష్ రాయి కంటి సురేష్, యాదయ్య, గ్రామ యువకులు మహిళలు పాల్గొన్నారు.

# కరీంనగర్ డిసిసి కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్, జూన్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మానకొండూరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ఉద్యమం పట్ల తన గౌరవాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఉద్యమకారుల త్యాగఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజా



పాలనను బలపర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని తెలిపారు. ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాన్ని అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం నిరంతరంగా కృషి చేస్తుందని, కాంగ్రెస్ పట్ల ప్రజల ఆదరణ కొనసాగాలని ఆకాంక్షించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచి ప్రజాపాలనను మరింత బలోపేతం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాల చైర్మన్ సత్తు మల్లేశం, డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, నాయకులు శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, గడ్డం విలాస్ రెడ్డి, ముస్తాక్ అహమ్మద్, వెన్న రాజ మల్లయ్య, కల్వల రామచందర్, కర్ర రాజశేఖర్, మునిగంటి అనిల్, కామ్ రెడ్డి రాంరెడ్డి, వంగల విద్యాసాగర్, నిహాల్, పాడిశెట్టి భూమయ్య, నూనె గోపాల్ రెడ్డి, సిరికొండ శివప్రసాద్, కుంభాల రాజకుమార్, మంద మహేష్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, వెన్నము రజితా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-జాతీయ పథకాన్ని ఆవిష్కరింపజేసిన సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా



**ఆమనగల్లు, జూన్ 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్లు సింగల్ విండో కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్ సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ జాతిపిత కెసిఆర్ గత పది సంవత్సరాలలో రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేశారు. అమరుల త్యాగ ఫలితం.. ఆయన కృషి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం వెంకటరెడ్డి, ఆమనగల్ సింగల్ విండో డైరెక్టర్లు జోగు వీరయ్య, దోల్యానాయక్, శ్రీపాల్, సేవ్య నాయక్, రమేష్, మహిళా సంఘం అధ్యక్షురాలు శోభ, సీఈఓ దేవేందర్, సింగల్ విండో సిబ్బంది అల్లాజీ, పద్మాకర్, మహేష్, రాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భా దినోత్సవం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**పానగల్, జూన్ 2( నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వనపర్తి జిల్లా పరిధిలోని పానగల్ మండల కేంద్రంలో, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహం ముందు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరము తెలంగాణ రాష్ట్ర ఇచ్చిన సోనియా గాంధీ చితపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా అధికారులు జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి గ్రంధాల సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు కేతపల్లి రవి, వెంకటేష్ నాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లారావు, భాస్కర్ యాదవ్, క్లాసికల్ కాంట్రాక్టర్ తిరుపతయ్య సాగర్, రాము యాదవ్, బ్రహ్మయ్య, నరేందర్ గౌడ్, వివిధ గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు జూపల్లి యువసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 10వతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల పై చదువుల కోసం సువర్ణ అవకాశం కల్పించనున్న సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్...

-విద్యార్థులు స్థిరపడే వరకు ఏ కోర్సు చేసిన అయ్యే ఖర్చును భరించేలా ముందుకు వచ్చిన కపిల్ విద్యా వారధి
-తల్లిదండ్రులు లేని, నిరుపేద ,ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులకు, 470 పై మార్కులు సాధించిన వారికి 8వ తేదీన అర్హత పరీక్ష...
-సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు అప్పిడి రాజారెడ్డి...

**కరీంనగర్, జూన్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కరీంనగర్ పదవ తరగతి లో ఉత్తీర్ణులైన నిరుపేద , తల్లిదండ్రులు లేని విద్యార్థుల పై చదువుల కోసం ఆర్థిక సహాయం చేయడానికి సంక్షేమ చారిటబుల్ ట్రస్ట్ నిర్ణయం తీసుకుందని , అందులో భాగంగా కపిల్ విద్య వారధి పేరుతో విద్యార్థులకు ఆర్థిక చేయూతని వ్వడానికి అవకాశం కల్పిస్తున్నట్లు ట్రస్టు ఉపాధ్యక్షులు అప్పిడి రాజిరెడ్డి తెలిపారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో పదవ తరగతి ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు, తల్లి , తండ్రి లేని విద్యార్థులు , 470 పై మార్కులు సాధించిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఇందుకోసం సంస్థ ఈనెల 8 న నిర్వహించనున్న అర్హత పరీక్ష లో అత్యధిక మార్కులు సాధించిన పదిమంది విద్యార్థినీ, విద్యార్థులను చేయడం జరుగుతుందని , ఎంపికైన వారు ఏ కోర్సు చేసిన, జీవితంలో వారికి నచ్చిన ఏ వృత్తిలోనైనా స్థిరపడే వరకు సంస్థ ద్వారా ఆర్థిక సహాయం చేయడంజరుగుతుందని తెలిపారు. సంక్షేమ ట్రస్ట్ చారిటబుల్ ట్రస్ట్ ను కరీంనగర్లో 1990 లో స్థాపించబడిందని, ట్రస్టు ఆధ్వర్యంలో సుశ్రుత క్యాన్సర్ హాస్పిటల్, కపిల్ బాల కుటీర్, సంక్షేమ స్కాలర్ స్కీం లాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగుతున్నాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థులు విద్యను కొనసాగించే ఆశయాన్ని గౌరవించి వారికి అవసరమైన మద్దతు అందించడం కోసం తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ట్రస్ట్ సువర్ణ అవకాశం కల్పిస్తుందని చెప్పారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు www. Kapil Vidya varadhi .org వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్లో జూన్ 5 వరకు దరఖాస్తు చేసుకోవాలని , జూన్ 8న కరీంనగర్లో అర్హత పరీక్ష ఉంటుందని తెలిపారు.

## అచ్చంపేటలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**అచ్చంపేట, జూన్ 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అచ్చంపేట పట్టణంలో బికే ప్యాలెస్ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఉద్యమకారుల త్యాగాలను స్మరించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణ ఏర్పడింది. చిన్నారుల ప్రదర్శనలు, గేయాలు, నాట్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన వందమందికి కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే లక్ష్యంతో ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే తెలిపారు. విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాల్లో రాష్ట్రం ముందుండి అభివృద్ధి సాధిస్తున్నదన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల అధ్యక్షులు, లబ్ధిదారులు, రెవెన్యూ అధికారులు, తహసిల్దారులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు

-ఐ అండ్ పిఆర్ లో రాజ్ కుమార్ మంచి పేరు సంపాదించుకున్నారు..
-కరీంనగర్ సమాచార పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జీ లక్ష్మణ్ కుమార్




**కరీంనగర్, జూన్ 2(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కరీంనగర్ ప్రభుత్వ అధికారులు ఉద్యోగులు అత్యుత్తమ సేవలు అందించినప్పుడే ప్రజల్లో మంచి గుర్తింపు లభిస్తుందని కరీంనగర్ సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. ఇందుకు గత 36 సంవత్సరాలుగా పలుచోట్ల పనిచేసి అటు అధికారులు ఇటు ప్రజల్లో మంచి పేరు సంపాదించుకొని పదవి విరమణ పొందిన రాజకుమార్ నిదర్శనమని తెలిపారు. కరీంనగర్ సమాచార, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న దామ రాజ్ కుమార్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని సప్తగిరి కాలనీలో ఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ సమాచార శాఖలో పని చేయడం ఒక గొప్ప అదృష్టమని, ఈ శాఖలో పని చేయడం వల్ల అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తే భాగ్యం కలుగుతుందన్నారు. జూనియర్ అసిస్టెంట్ రాజ్ కుమార్ కరీంనగర్ కార్యాలయంలో వృత్తి నిబద్ధతతో అంకితభావంతో విధులు నిర్వర్తించారని, అటు అధికారులు ఇటు ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నారని పేర్కొన్నారు. సౌమ్యుడిగా, వివాద రహితుడిగా తన పని తాను చేసుకుంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారని, ఇలా నిబద్ధతతో విధులు నిర్వర్తించేవారు చాలా అరుదుగా ఉంటారని పేర్కొన్నారు. ఇన్ని రోజులు ఉద్యోగం పట్ల అంకితభావంతో పనిచేసిన రాజకుమార్ ఇకపై కుటుంబ సభ్యులతో మెదులుతూ ప్రశాంతమైన జీవనం సాగించాలని లక్ష్మణ్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా కరీంనగర్ సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్ కుమార్, అధికారులు, సిబ్బంది రిటైర్డ్ అధికారులు, బంధుమిత్రులు రాజ్ కుమార్ దంపతులను ఘనంగా సన్మానించారు. శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాజకుమార్ తో ఉన్న అనుబంధము, ఆత్మీయతను పలువురు అధికారులు, ఉద్యోగులు నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జేఆర్ఈ ఉషారాణి, రిటైర్డ్ సీఐ ఏ సత్యనారాయణ డిప్యూటీ ఇంజనీర్ నర్సింగ్ రావు సమాచార శాఖ రిటైర్డ్ అధికారులు పూర్ణచందరు, కనకయ్య, భూమయ్య శంకరయ్య చంద్రయ్య, కరీంనగర్ కార్యాలయ సిబ్బంది శ్రీధర్ శివాని పీ చిట్టమ్మ,ఆయేషా జగన్ బండారి భూమేష్ శ్రీనివాస్ తిరుపతి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరుల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పాలన

-రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**మానకొండూరు, జూన్ 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో అమరులైన పోరాట యోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు మనమంతా పునరంకితం కావాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎల్.ఎం,డీ కాలనీలోని ప్రజాభవన్ లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ యువకులు, ఉద్యమకారుల అమరత్వంతో సిద్ధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో వారి ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగిస్తున్నదని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినాన అమరులైన పోరాట యోధులను స్మరించుకుంటూ వారికి నివాళు లర్పించాల్సిన అవసరం ఉందన్నారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రాన్ని అప్రజాస్వామికవాదుల చేతుల్లో పెట్టకుండా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే కాంగ్రెస్ పార్టీ చేతుల్లో పెట్టి నియంతృత్వాన్ని పారద్రోలిన తెలంగాణ ప్రజలను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభినందించారు. రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ రానున్న రోజుల్లో రాష్ట్ర అన్నిరంగాల్లో అగ్రగామిగా నిలుస్తూ ప్రగతి పథంలో ముందుకు దూసుకెళ్లాలని, ప్రజల ఆశలు నెరవేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, గోపు మల్లారెడ్డి, అలువాల కోటి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, పడాల శంకరయ్య, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, చింతల లక్ష్మారెడ్డి, రాములు యాదవ్, పోలు రాము,రమేశ్, కొత్త తిరుపతిరెడ్డి,తమ్మనవేణి రమేశ్ యాదవ్, అట్ల అనిల్, ఓదెలు, శ్రీనివాస్ రెడ్డి, చెప్యాల శ్రీనివాస్ గౌడ్, నాగిశెట్టి రాజయ్య, తోట శ్రీనివాస్, వంగల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.



వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం



వెల్దండ మండల కార్యాలయం

**వెల్దండ,జూన్ 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, జెండావిష్కరణలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి , సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటేష్ గౌడ్, పర్వత్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షుడు కొయ్యల పుల్లయ్య, ఎర్ర శీను సిమ్మల తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంజీవ్ కుమార్ యాదవ్, తక్కెళ్ళపల్లి శేఖర్, ముదిగొండ రమేష్, కడారి శీను, ఎండి రషీద్ గుద్దటి కిష్టాల్ మట్ట భరత్ మట్ట మల్లేష్ , తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎమ్మార్వో కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఎమ్మార్వో కార్తీక్ కుమార్ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిటి కిరణ్ కుమార్, ఆర్ ఐ శంకర్ కార్యాలయ సిబ్బంది మరియు వెల్దండ సిఐ విష్ణువర్ధన్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వెల్దండ పోలీస్ స్టేషన్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకున్న పోలీస్ సిబ్బంది. మరియు పోలీస్ స్టేషన్లో పతావిష్కరణ చేసిన ఎస్ఐ జక్కిఉల్లా తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం లో పాల్గొన్న పోలీస్ సిబ్బంది

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






**కల్వకుర్తి, జూన్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కల్వకుర్తి మండల పరిధిలోని పంజుగుల గ్రామంలోని రైతు వేదిక,గ్రామ పంచాయతీ కార్యాలయం మరియు ప్రభుత్వ పాఠశాల నందు ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు ..ముందుగా తెలంగాణా తల్లి మరియు ప్రో,, జయశంకర్ గార్ల చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అసువులు బాసిన ఉద్యమకారులని గుర్తు చేసుకొని,తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం యొక్క ఆవశ్యకతను గురించి తెలియజేశారు ఎంతో మంది మహనీయుల ప్రాణ త్యాగం వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి పాష,గ్రామ కార్యదర్శి కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు రామేశ్వరయ్య,ఉమాదేవి, ఆంజనేయులు, వైదూర్య మరియు అంగన్వాడీ టీచర్లు ఆశ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, మాజీ ప్రజాప్రతినిధులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవం...

## పాల్గొన్న శ్రీరాములు అందెల



**బాలాపూర్,జూన్ 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలో ఈరోజు శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణ మహోత్సవం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క కల్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై బీరప్ప స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ బీరప్ప స్వామి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు జోరాల ప్రభాకర్ మరియు రావుల మల్లేష్ కలిసి శ్రీరాములు ని ఘనంగా ఆహ్వానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ సీనియర్ నాయకులు పెరాల శేఖర్ జి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీరకర్ణ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, బంగారు అనిత ప్రభాకర్, గూడెపు ఇంద్రసేన, దడిగ శంకర్, బిజెపి మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు నవారు శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం వెంకటేష్, కొంతం ప్రకాష్ రెడ్డి, సంపత్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, గుండె నాగార్జున, దొడ్డి శ్రీశైలం, క్యారగారి అరవింద్, గడ్డం గణేష్, గడ్డం మధుతేజ, మీర్పేట్ మాజీ కార్పొరేటర్లు నీలా రవి నాయక్, చెవ్వ శ్రవణ్ కుమార్, రవి నాయక్, బిజెపి సీనియర్ నాయకులు గాజుల మధు, నిమ్మల రవికాంత్ గౌడ్, అంకంగారి రవి గౌడ్, బిట్టు, మురళీధర్ రెడ్డి, బిజెపి, బీజేవైఎం నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన పిఏసిఎస్ పాండుయాదవ్



**మహేశ్వరం జూన్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో..తెలంగాణ రాష్ట్ర ఆవిర్బావ దినోత్సవం సందర్భంగా మహేశ్వరం మండల పిఏసిఎస్ కేంద్ర కార్యాలయ ఆవరణలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ దేవరంపల్లి.వెంకటేశ్వర్ రెడ్డితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించిన పిఏసిఎస్ చైర్మన్,రంగారెడ్డి జిల్లా డీసీఎంఎస్ డైరెక్టర్ మంచే.పాండు యాదవ్ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్లు కాడమోని ప్రభాకర్,పోల్కం బాలయ్య,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునగపాటి నవీన్,మాజీ సర్పంచ్ బండారు లింగం,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉద్యమ కారుడు దిద్దేల అశోక్ ముడిరాజ్,ఆంజనేయులు గౌడ్ ,శివ,గణేష్,రాఘవేందర్,బాబయ్య తదితరులు పాల్గొన్నారు

# కుత్బుల్లాపూర్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుక



**కుత్బుల్లాపూర్, జూన్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం డివిజన్ పరిధిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. వేడుకకు ముఖ్య అతిథిగా బిజెపి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మల్లారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కీలకంగా పనిచేసిన నాయకులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షులు సాయి నేత, డాక్టర్ కరుణాకర్, తారా సింగ్, జగదీష్ గుప్తా, మురళీకృష్ణ, రేవంతి రెడ్డి, శివానంద్, నరేష్, రాజు, లక్ష్మణ్ గౌడ్, లక్ష్మణ్ తౌరియా, శ్రీనివాస్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ములుగు ఘటనపై జూమ్ సమీక్ష

**నష్టపరిహారం జాప్యంపై రైతు కమిషన్ అసహనం మల్టీనేషనల్ కంపెనీల తీరుపై చైర్మన్ కోదండ రెడ్డి సీరియస్**



**హైదరాబాద్, జూన్ 2(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ములుగు జిల్లాలో విత్తనోత్పత్తి వ్యవహారం తీవ్ర వివాదాస్పదంగా మారిన నేపథ్యంలో, రైతులకు న్యాయం జరగకపోవడాన్ని రైతు కమిషన్ తీవ్రంగా పరిగణించింది. బాధితులకు ఇప్పటివరకు నష్టపరిహారం అందకపోవడంపై అసహనం వ్యక్తం చేస్తూ, రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అధ్యక్షతన సోమవారం జూమ్ వేదికగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, తెలంగాణ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చిత్ర మిశ్రా, డైరెక్టర్ ఆఫ్ సీడ్స్ కేశవులు, రైతు కమిషన్ సభ్యుడు భూమి సునీల్, సలహాదారులు రామాంజనేయులు, దొంతి నర్సింహా రెడ్డి, ఎం. శ్రీనివాస్ రెడ్డి, అడ్వకేట్ రామచంద్ర రెడ్డి సహా కమిషన్ అధికారులు హాజరయ్యారు. విత్తనోత్పత్తి బాధితులకు ఇప్పటివరకు పరిహారం చెల్లించకపోవడంపై కమిషన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. పరిహారం చెల్లింపు ప్రక్రియలో ఆలస్యం జరగడం, బాధితుల ఎంపిక విషయంలో స్పష్టత లేకపోవడాన్ని కమిషన్ తప్పుపట్టింది. దీనివల్ల రైతుల్లో అసహనం పెరిగిందని, న్యాయం జరిగే నమ్మకం దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేసింది. మల్టీనేషనల్ కంపెనీల తీరుపై కూడా కమిషన్ తీవ్రంగా స్పందించింది. రైతుల జీవితాలతో చెలగాటం ఆడే ధోరణిని సహించబోమని స్పష్టం చేసింది. తమ లాభాల కోసం బాధ్యతల్ని విస్మరిస్తున్న ఈ సంస్థలపై చర్యలు అవసరమని అభిప్రాయపడింది. ఇప్పటివరకు జరిగిన పరిణామాలపై ములుగు కలెక్టర్ రైతు కమిషన్ చైర్మన్‌కు సమగ్ర నివేదికను సమర్పించారు. సమస్య పరిష్కారానికి మరింత వేగవంతమైన చర్యలు తీసుకోవాలని, బాధిత రైతులకు న్యాయం జరుగేలా తక్షణం పరిహారాలు అందించాలని కమిషన్ స్పష్టమైన సూచనలు చేసింది.

# జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన డిప్యూటీ తాసిల్దార్ నవత

- పెద్దపులి నాగారం గ్రామంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నవత



**మహేశ్వరం,జూన్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా.. మహేశ్వరం డిప్యూటీ తాసిల్దార్ నవత జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం మాట్లాడుతూ.... అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం 1969 కంటే మొదటి దశ నుంచి 1200 మంది తెలంగాణ అమరవీరుల త్యాగపల పోరాటంతో 2014 జూన్ రెండున తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది, అని డిప్యూటీ తాసిల్దార్ నవత తెలియజేశారు... ఈ యొక్క కార్యక్రమంలో... పిఏసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్, బండారి లింగం ముదిరాజ్,పంచాయతీ కార్యదర్శి రామకృష్ణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పల్నాటి యాదయ్య, మాజీ వార్డు సభ్యులు గాజులపల్లి నరసింహ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జిల్లా పరిషత్ హై స్కూల్ చైర్మన్, పల్నాటి అశోక్ మాజీ వార్డ్ సభ్యులు, ఆయిలా శివకుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు అమీర్పేట రాములు, ఆయిల యాదయ్య గౌడ్, గ్రామపంచాయతీ కారోబార్ సురేష్,అంగన్వాడి టీచర్స్ మరియు గ్రామస్తులు గ్రామపంచాయతీ సిబ్బంది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారులదే ప్రధాన పాత్ర

**తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్**



**రంగారెడ్డి,జూన్ 2 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర వెలకట్టలేనిదని తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్. కొనియాడారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా మలి విడత ఉద్యమకారులను ఉద్దేశించి.మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ఏర్పడిన పార్టీలకు అతీతంగా ఉంటూ రాష్ట్రాన్ని సాధించేవరకు వేలాది మంది ఉద్యమకారులు రాష్ట్ర సాధన కోసం తమ వంతుగా కృషి చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా మన ప్రాంతంలో సామాన్య ప్రజల నుంచి మేధావుల వరకు అన్ని వర్గాల ప్రజలు ఉద్యమంలో పాల్గొని తమదైన పాత్రను పోషించారు. ఉద్యమంలో భాగంగా కొందరు జైలుకు వెళ్లారని, పోలీసులు కేసులు పెట్టారని, సీమాంధ్రలో బెదిరింపులకు దిగిన భయపడకుండా రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు చేసిన పోరాటం తీరు నేటి యువతకు ఆదర్శనీయమని గుర్తు చేశారు. సకల జనుల సహకారంతో స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఇందులో ఉద్యమకారులు మొదటి వరుసలో ఉంటారని అభిప్రాయపడ్డారు.

# దేవేందర్ గౌడ్ మరణంతో బిజెపిలో తీరని లోటు

-పార్థివ దేహాన్ని పై బిజెపి జెండా కప్పి నివాళులర్పించిన అందెల శ్రీరాములు

-మంచి నాయకుడిని కోల్పోయాం శ్రీరాములు



**కందుకూర్,జూన్ 2 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల్ కటికపల్లి గ్రామ వాస్తవ్యులు బిజెపి సీనియర్ నాయకులు దేవేందర్ గౌడ్ ఈరోజు స్వర్గస్తులయ్యారు విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ అందెల శ్రీరాములు నివాసానికి వెళ్లి దేవేందర్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీరాములు దేవేందర్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. దేవేందర్ గౌడ్ మరణించడం చాలా బాధాకరమని లేని లోటు పార్టీకి చాలా నష్టమని, పార్టీకి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, మండల బిజెపి మరియు బీజేవైఎం నాయకులు నివాళులు అర్పించారు.